క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ఆదిలాబాద్‌టౌన్: క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన ఉండాలని రిమ్స్ క్యాన్సర్ వైద్యనిపుణులు జక్కుల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గుట్కా, టొబాకో, సిగరేట్, మత్తుపదార్థాలు, పోషక పదార్థాల లోపంతో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం, లెక్చరర్లు పృథ్వీరాజ్, యాఖుబ్ అలీ, రఘు, స్వప్న, నరేశ్, కునాల్ పాల్గొన్నారు.

కోట్నాక భీంరావుకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

ఇంద్రవెల్లి: మాజీ మంత్రి కోట్నాక భీంరావు 23వ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోట్నాక భీంరావు జిల్లాలోనే తొలి గిరిజన పట్టభద్రుడు, తొలి గిరిజన శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి వర్గంలోనూ స్థానం పొందిన రాజకీయ నాయకుడని గుర్తుచేశారు. ఆదివాసీల అభివృద్ధి, చైతన్యం కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్, కొట్నాక్ భారిక్‌రావ్, తొడసం నాగోరావ్, జ్యోతిరావ్, సుర్పం మంతు, గంగారం పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

ఇచ్చోడ: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల శనివారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి ఆయా పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

పరామర్శ

బోథ్: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండలంలో పలు కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. బోథ్ మాజీ వీడీసీ అధ్యక్షుడు గట్ల గంగాధర్ శుక్రవారం మరణించిన విషయం తెలిసి, ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం, భోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్‌కు ఇటీవల హైదరాబాద్‌లో కంటి శస్త్రచికిత్స జరిగింది. ఆయన ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనన పరామర్శించారు. దన్నూర్ (బి) గ్రామానికి చెందిన మునిగెల శైలజ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

పంట నష్టంపై సర్వే

బేల: మండలంలోని పెన్‌గంగ పరీవాహక ప్రాంతలైన సాంగిడి, నారాయణ్‌పూర్ రెవెన్యూ గ్రామాల శివారుల్లో భారీ వర్షాలు, పెన్‌గంగ బ్యాక్‌వాటర్‌తో దెబ్బతిన్న పత్తి, కంది, సోయా పంటలను శుక్రవారం ఏఈవోలు సతీష్, శివలు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని సర్వే చేశారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రూపేష్‌రెడ్డి, రైతులు చౌహాన్ సుధాకర్, రాంరెడ్డి, మంచికంటి సాయి, దయాకర్, ఉన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్ అన్నారు. వెంటనే పనులు చేపట్టాలని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. డ్రెయినేజీల్లోని మురుగు రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు.

డీజేలకు అనుమతి లేదు

ఆదిలాబాద్‌టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజే, లేజర్ లైట్లకు అనుమతి లేదని వన్‌టౌన్ సీఐ సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని చించర్‌వాడ కాలనీలో గణపతి మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా గణపతి ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు.

వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే


బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనలను పరిశీలించారు. తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అడెల్లి రోడ్డు పనులు వెంటనే మొదలు పెడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చించర్‌వాడలో..


శివాజీచౌక్‌లో ఆపరేషన్ సిందూర్ గణనాథుడు

విఘ్నేశ్వరాయా.. విభిన్న రూపాయా


ఎలక్ట్రానిక్ మీడియా గణపయ్య


తిర్పెల్లిలోని శివలింగం ఆకారంలో..


భుక్తాపూర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ శివబాల్ గణేష్


రాణిసతీజి కాలనీలో గంగా హారతి గణేష్

ఆదిలాబాద్: హైదరాబాద్ మహానగరం తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. అందులోనూ జిల్లా కేంద్రంలో వేడుకలు కన్నుల పండుగగా సాగుతాయి. వినాయక చవితి నుంచి నిమజ్జన శోభాయాత్ర వరకు జిల్లా కేంద్రంలో ఆధ్యాత్మిక శోభా నెలకొంటుంది. ప్రతీ వీధి వీధిన లంబోదరుడు కొలువుదీరి భక్తుల పూజలు అందుకుంటున్నాడు. పట్టణంలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఆ ఆదిదేవుని వివిధ రూపాల్లో ప్రతిష్టిస్తూ తమదైన శైలిలో ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

ఏకదంతుని బహు రూపాలు..

ఏకదంతుడు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాడు. శాంతినగర్ కాలనీలో గంగపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడు మూషికాలతో ఆడుకుంటూ ఆకట్టుకుంటున్నాడు. రాణీ సతీజీ కాలనీలో గంగా హారతి ఇస్తూ లంబోదరుడు ఆకర్షిస్తున్నాడు. భుక్తాపూర్ కాలనీలో చదువు విశిష్టతను తెలుపుతూ.. శ్రీ శివ బాల్ గణేష్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులతో గణేషుడిని కొలువుదీర్చారు. తిర్పెల్లి కాలనీలో ఆజాద్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరీ పుత్రుడు శివలింగం రూపంలో, శివాజీ చౌక్ ప్రాంతంలో డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన ఆపరేషన్ సిందూర్ ఇతివృత్తంతో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు. అదేవిధంగా టీఎన్జీఓఎస్ రోడ్డులో మాత పార్వతితో కొలువైన గణనాయకుడు, మణికంతుడు. బ్రాహ్మణవాడ కాలనీలో శ్రీ శివశక్తి గణేష్ మండలి, తిర్పెల్లి కాలనీలో శ్రీ బాల వినాయక గణేష్ మండలిల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన సింహాసనంపై రాజసంతో కూర్చున్న గణేషుడు. చించర్ వాడలో త్రిమూర్తులకు వడ్డిస్తున్న అనసూయ దేవికి సహాయం చేస్తున్న గణనాథుడు. కుమార్ జనతా గణేష్ మండలి ఆధ్వర్యంలో కుమార్ పేటలో ప్రతిష్టించిన 54 అడుగుల మహా వినాయకుడు. ఇలా వివిధ రూపాల్లో గణనాథుడు పూజలందుకుంటున్నాడు. ఈసారి వివిధ ఆకృతుల్లో కొలువుదీరిన వినాయకులు మట్టివే కావడం విశేషం.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఇచ్చోడ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్నారు. 37 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, ఏఎస్ఎం స్రవంతి, తదితరులు ఉన్నారు.

భీంపూర్: రోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ నిఖిల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జెల్కోరి, అంతర్గావ్, అర్లి, కొజ్జన్గూడ, గిర్గాం, గోవింద్‌పూర్, భీంపూర్ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు మేఘ, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, లచ్చుబాయ్, సుజాత, జానాబాయ్, విజయలక్ష్మి, భాగ్యవతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: అనారోగ్యాల బారిన పడకుండా విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అంకోలి పీహెచ్‌సీ సూపర్ వైజర్ సుభాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మామిడిగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ ఇందుబాయి, పవర్ ప్రేమ్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రొడ్డ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం


పార్టీలో చేరుతున్న నాయకులు

బోథ్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సొనాల మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో పలు పార్టీలకు చెందిన అర్జున్, పాండురాంగ్, సదాశివ్, దత్త, గజానన్, గణేష్, విట్టల్, పురుషోత్తం, తెలంగ్‌రావు, సోమన్న, బాలాజీ, సంతోష్, కృష్ణ, హరి సింగ్, బాల్ సింగ్ కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరే పోతన్న, సోనాల పట్టణ అధ్యక్షుడు చెట్లపల్లి అనిల్, ఆత్మ డైరెక్టర్ శ్రీధర్ ముండే, పీఏసీఎస్ డైరెక్టర్ పోశెట్టి, అమత్ రావు, రాజేష్, చెట్లపల్లి సుధీర్, జ్ఞానేశ్వర్, మాధవరావు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


నివాళులర్పిస్తున్న పాఠశాల సిబ్బంది

ఆదిలాబాద్‌రూరల్: మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని భీంసరి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సులోచన మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్రం బాధ్యులు మజీద్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్ సింగ్, గోవర్ధన్, వెంకన్న, సునీల్, శ్యాంసుందర్, అర్చన, వ్యాయమ ఉపాధ్యాయుడు స్వామి పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు రాంమూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, నర్సింగ్ రావ్, అనిత, ముజీబ్, శ్వేత, కపిల్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బేల ఎంఈవోగా మహాలక్ష్మి


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఈవో మహాలక్ష్మి

బేల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో శుక్రవారం మండల విద్యాధికారిగా కదం మహాలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడ మండల విద్యాధికారిగా పనిచేసిన కోల నర్సింలు గత నెలలో పదవీ విరమణ పొందారు. ఆ స్థానంలో సిర్సన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కదం మహాలక్ష్మిని మండల విద్యాధికారిగా (ఎఫ్ఏసీ) నియమిస్తూ విద్యాశాఖ ఆర్జేడీ (వరంగల్) నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఆమెను పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు దేవ్‌రావు, ప్రధాన కార్యదర్శి నితిన్, రాంచందర్, అరుణలు సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీలు వెంకన్న, రేణుక, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఆదిలాబాద్‌టౌన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీధర్ చౌహాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతీ విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని సూచించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాన్షు, కుమారస్వామి, లెక్చరర్లు పాల్గొన్నారు.

మరింత ఉన్నతంగా ఎదగాలి

ఆదిలాబాద్‌రూరల్: సమాజంలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందని, తమ వృత్తిని బాధ్యతగా నిర్వర్తిస్తూ మరింత ఉన్నతంగా ఎదగాలని మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెల ఆడేల్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శుక్రవారం మాదిగ జాగృతి సంఘం సమావేశం నిర్వహించారు. పదోన్నతులు పొందిన పీజీ హెచ్‌ఎం సామెర్ల నర్సయ్య, స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయునిగా పదోన్నతి పొందిన ఎల్మల నగేశ్, శివన్న, పీఎస్ హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన అన్నెల మోహన్, ఏఆర్ ఎస్సైగా పదోన్నతి పొందిన కొత్తూరి రమేష్‌లను ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గట్టయ్య, ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ రమేశ్, రాజేశుడు, రమేశ్, పెంటపర్తి ఊషన్న, చంటి, గంగన్న, కత్తి శ్రీధర్ బాబు, రామగిరి అశ్విని, బట్టు గణేష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్

ఉట్నూర్‌రూరల్: ఆదిలాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ శుక్రవారం ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ జిల్లాలోని పలు విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.

‘ఎస్టీ జాబితాలో చేర్చాలి’


ఎంపీ గోడం నగేశ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

నేరడిగొండ: మథుర లబాన సమాజాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని మథుర లబాన సమాజ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్‌ను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీ మథుర లబాన సమాజ జిల్లా నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఎంపీని కలిసిన వారిలో సాబ్లే అమర్ సింగ్, పడ్వాల్ సర్దార్ సింగ్, పడ్వాల్ ఫత్తు సింగ్, అజడే కేవల్ సింగ్, పడ్వాల్ నానక్ సింగ్, సాబ్లే సంతోష్ సింగ్, సాతల్యా, పడ్వాల్ హుషార్ సింగ్, సాబ్లే రాంచంద్, తదితరులు ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇవరికీ ఇబ్బంది కలగకుండా పనులు శరవేగంగా చేపట్టాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని పోలీసులకు సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని నర్సాపూర్(బి), జైత్రంతండా గ్రామాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పర్యటించారు. నర్సాపూర్ (బి) బ్రిడ్జిని పరిశీలించారు. అలాగే జైత్రంతండాలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేపడుతానని అన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో పలువురిని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


తెలుగు ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్‌ఎం


మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో..

ఉట్నూర్‌రూరల్: మండలంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల సాలెవాడ గ్రామంలో గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడిని సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు జాదవ్ రవికుమార్, ఉపాధ్యాయులు మనోజ్ రెడ్డి, శ్రీధర్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: సొనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో తెలుగు కవి గిడుగు రామమూర్తి, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు.

నార్నూర్: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో క్రీడా, తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. అనంతరం పీఈటీ విశ్వనాథ్, తెలుగు ఉపాధ్యాయుడు నీలయ్యను సన్మానించారు.

ఇచ్చోడ: మండలంలోని మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మాట్లాడుతూ.. విద్యార్థులు మతృభాషను మరిచి పోవద్దన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రాంమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం, తెలుగు విభాగం హెచ్‌వోడీ రేఖ, వైస్ ప్రిన్సిపాల్ రఘు గణపతి, లెక్చరర్లు నరేశ్, శ్రీనివాస్, స్వప్న, చంద్రకాంత్, సోని, పూనం, కునాల్, పృథ్వి పాల్గొన్నారు.

‘స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తాం’


తహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

బోథ్: మండలంలోని కరత్వాడ పరిధిలోని జీడిపల్లె గ్రామంలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. శుక్రవారం తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. జీడిపల్లెలో వంద శాతం ఆదివాసీ గిరిజనులు ఉన్నారని, సుమారు 300 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం పోలింగ్ కేంద్రంగా ఉన్న కరత్వాడకు, జీడిపల్లెకు మధ్య ఆరు కిలోమీటర్ల దూరం ఉందన్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ద్యాగాల నారాయణ, రాజ్ గోండ్ సేవా సమితి డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశ్వర రావు, మండాడి రాము పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

నార్నూర్: లయన్ క్లబ్ ఆధ్వర్యంలో పేద గిరిజన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ ఫీజును శుక్రవారం గాదిగూడ మండలంలోని ఝరి ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రవీందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లయన్ క్లబ్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆర్థిక ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థులు చదువుకు దూరం అవద్దని, పదిమంది విద్యార్థుల ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్, గాదిగూడ ఎంఈవో మనోహర్, రాథోడ్ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోథ్ కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

బోథ్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్మీడియట్, పాఠశాలలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రత్యేకాధికారి రాథోడ్ వలిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ 20, బైపీసీ 5, పాఠశాలలో 6వ తరగతి 10, 7వ తరగతి 10, 8వ తరగతి 10, 9వ తరగతి 5 సీట్లకు ఉన్నాయన్నారు. అడ్మిషన్ పొందాలనుకునే అభ్యర్థుల ఒ రిజినల్ సర్టిఫికెట్లతో కేజీబీవీలో హాజరు కావాలని కోరారు.

దేశీదారు పట్టివేత

తలమడుగు: మండలంలోని సోనాపూర్‌లో గ్రామంలో ఆత్రం సోనిరావు దేశీదారు విక్రయిస్తుండగా ఎస్సై రాధిక శుక్రవారం పట్టుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర మద్యం తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 31 దేశీదారు బాటిల్ లభ్యమయ్యాయి. మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టుకున్న మద్యం విలువ దాదాపు రూ. 3000 వేల వరకు ఉంటుందన్నారు.

మట్కా నిర్వాహకుడి రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్ నగర్‌కు చెందిన మట్కా నిర్వాహకుడు మహ్మద్ లతీఫ్‌పై 2018లో కేసు నమోదైనట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. అప్పటి నుంచి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్న ఆయనను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

సిరికొండ: మండలంలోని చిమ్మన్‌గూడ గ్రామంలో పోలీసులకు వచ్చిన సమాచారం ప్రకారం పలు ఇళ్లల్లో ఎస్సై పూజ శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. గ్రామంలోని ముగ్గురి ఇళ్లల్లో గుండుబా తయారీ చేసి 15 లీటర్ల బెల్లం పానకంను పట్టుకొని పారబోశారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పూజ తెలిపారు.

‘రోడ్లపై పశువుల సంచరించకుండా చూడాలి’

ఇచ్చోడ: రోడ్లపై పశువులు సంచరించకుండా యాజమానులు చూడాలని మెజార్ పంచాయతీ ఈవో సురేశ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం రోడ్లపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలో వేసినట్లు తెలిపారు. పశువుల సంచారంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.